ప్రకాశం జిల్లా తేది:17.06.2022

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారణ లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపియస్., గారు

జిల్లా వ్యాప్తంగా నో ఆక్సిడెంట్ డే డ్రైవ్ ను సమర్ధవంతంగా అమలు చేస్తున్న పోలీసులు

రోడ్డు ప్రయాణాల్లో భద్రతా నియమాలు పాటించండి... మీ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోండి: జిల్లా ఎస్పీ గారు.

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు మరియు సిబ్బంది రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా వ్యాప్తంగా నో యాక్సిడెంట్స్ డే డ్రైవ్ చేపట్టి ప్రమాదాలను నివారిస్తున్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ నియమాలపై ప్రతి ముఖ్యమైన కూడళ్లు, బ్లాక్ స్పాట్స్, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియాల వద్ద, జాతీయ రహదారులపై ప్రమాద సంకేత బోర్డులు, రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాలు సంకేత బోర్డులను ఏర్పాటు చేస్తూ, రోడ్డుపైకి అడ్డంగా ఎగబాకిన చెట్ల పొదలను గుర్తించి వాటిని JCB సహాయంతో వాటిని తొలగిస్తున్నారు.

అంతేకాకుండా రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులతో పాటు పట్టణ, గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. నో హెల్మెంట్, సీటు బెల్టు ధరించక పోవటం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, డ్రంకన్ డ్రైవింగ్ వలన కలిగే ప్రమాదాల గురించి వాహనదారులకు అవగాహన కల్పించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వలన ప్రమాదాలు జరిగి అనేక మంది వారి విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, దాని ప్రభావం వారి కుటుంబంలో భార్యతో పాటు వారిపై ఆధారపడ్డ తల్లిదండ్రులపై ఎంతోగాను ఉంటుందని ఎస్పీ గారు గుర్తు చేశారు. కడప జిల్లా, పోరుమామిళ్ల మండలంకు చెందిన సిహెచ్.తిరుపతయ్య (27 సం.)అనే వ్యక్తి సుగంధం వ్యాపారంలో తన అన్న సిహెచ్. శ్రీనివాసులుకు సహకరిస్తూ బేస్తవారిపేటకు చెందిన నుసుం సుబ్రహ్మణ్యం గారి అన్న ఇంటికి వచ్చి 16.09.2022న ఉదయం సుమారు 09.30 గంటల సమయంలో ఒక్కడే సుబ్రహ్మణ్యం మోటార్ సైకిల్ పై హెల్మెట్ ధరించకుండా బెస్తవారిపేట నుండి కంభం వైపు వెళ్తు గొట్టంమిల్లు గ్రామం, వీరబ్రంహేంద్ర స్వామి గుడి ముందు టర్నింగ్ వద్దకు వెళ్లేసరికి ఎదురుగా కంభం వైపు నుండి RTC బస్సు ఓవర్ స్పీడ్ తో వచ్చి ఢీ కొనడంతో హెల్మెట్ లేక

పోవటంతో తిరుపతయ్య తలకు, కాళ్లు, చేతులకు మరియు శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మరణించాడని, దీంతో ఎంతో జీవితం చూడాల్సిన ఆ యువకుని నిండు ప్రాణాలు తిరిగిరాని లోకాలకు వెళ్ళాయని, అతనిపై ఆధారపడ్డ తల్లిదండ్రులు, అన్నాతమ్ముళ్ళు, అక్కకు తీరని లోటును మిగిల్చిందని జిల్లా ఎస్పీ గారు ఆవేదన వ్యక్తపరిచారు.

కావున వాహనదారులు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని, అతి వేగం, మద్యం మత్తులో వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు మీ భద్రత మరియు మీ కుటుంబ క్షేమం దృష్టిలో ఉంచుకొని సురక్షితంగా గమ్యస్థానాలను వెళ్లాలని  ఎస్పీ గారు సూచించారు.




ప్రమాదం
జరుగు స్థలం
GO
SLOW


JCB







